కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
మంగళవారం 04, జులై 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



### వచ్చే ఎన్నికల్లో 100 సీట్లు గెలిచి బీఆర్ఎస్‌ను

# బొంద పెడతాం

- కాంగ్రెస్ నేత పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- హిట్లర్ ప్రభుత్వం వద్దు
- బీఆర్ఎస్ ఎన్ని అడ్డంకులు సృష్టించినా తరలి వచ్చారు..
- కాంగ్రెస్‌లో స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు ఎక్కువ
- బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరు
- తట్టుకోలేకే అనేక విమర్శలు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

వచ్చే ఎన్నికల్లో వంద సీట్లు గెలిచి అహంకారం తో విర్రవీగుతున్న బీఆర్ఎస్‌ను బొందపెడతామని కాంగ్రెస్ నేత, మాజి ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి జోస్యం చెప్పారు. భయంతో కూడిన హిట్లర్ లాంటి వేదికలు తమవి కావని, ప్రజలు హిట్లర్ పాలించే ప్రభుత్వాలు కోరుకోవడం లేదని.. కాంగ్రెస్ లో స్వేచ్ఛ, స్వతంత్రాలు ఎక్కువని ఖమ్మం మాజీ ఎంపీ, కాంగ్రెస్ నేత పొంగులేటి శ్రీనివాస రెడ్డి అభిప్రాయ పడ్డారు. సోమవారం ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బహిరంగ సభకు భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులకు, నాయకులకు, తన అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 కి 10 కాదు రాష్ట్రవ్యాప్తంగా 100 సీట్లు గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని, బీఆర్ఎస్ ను బొంద పెడుతామని ధీమా వ్యక్తం చేశారు. తాను ఇంతకాలం పదవులు లేకున్నా ప్రజల్లోనే ఉన్నానని, అనేక సమావేశాలు ఏర్పాటు చేసి వారి కష్టసుఖాల్లో పాలు పంచుకున్నాని తెలిపారు. అనేక మంది అభిప్రాయాలు తీసుకున్నాకే కాంగ్రెస్ లో చేరానని చెప్పారు. తాను జనంలోనే ఉన్నా కాబట్టి తనకు రిటర్న్ గిఫ్ట్ గా అంతమంది వచ్చి సభను విజయవంతం చేశారన్నారు. ఉమ్మడి జిల్లా నాయకులంతా కలిసి పనిచేశారని, వివిధ రాష్ట్రాలనుంచి సీఎంలను రప్పించుకుని గతంలో ఇక్కడ జరిగిన బీఆర్ఎస్ సభకు.. ఇప్పుడు జరిగిన పొంగులేటి సభకు తేడా గమనించాలన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాకతో సభలో జోష్ మిగతా 2లో..



### రాహుల్‌వి అన్నీ

# అబద్ధాలే..

- దమ్ముంటే కాళేశ్వరం ప్రాజెక్టుకుపై చర్చకు రావాలి..
- ఎమ్మెల్సీ తాతా మదుసూదన్

వనం నాగయ్య, కెరటం న్యూస్

బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఖమ్మం జిల్లా పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ జన గర్జన సభలో బీఆర్ఎస్ పార్టీపై ఆసత్యాలు మాట్లాడటం జరిగిందన్నారు. రాహుల్ గాంధీ దేశం మొత్తం తిరిగాడు కాబట్టి కొంచెం మెచ్యూరిటీ వచ్చింది అనుకున్నాం కానీ ఎవరు రాసిన స్క్రిప్ట్ చదివారు. మాకు అధికారం ఇస్తే పొడు భూములకు పట్టాలు ఇస్తాం అన్నారు. దశాబ్దాలుగా పరిష్కారం కానటువంటి పొడు భూములను.. 4లక్షల ఎకరాల్లో ఆదివాసీలకు, గిరిజనులకు ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్ దే అన్నారు. అదే రోజు ఇచ్చిన పట్టాలకు రైతు బంధు ఇచ్చామని గుర్తు చేశారు. మీకు అవగాహన లేకపోతే ఎలా? ఉమ్మడి జిల్లాలో పొడు రైతులు మిగతా 2లో..

### ఘనంగా మధిర మార్కెట్ కమిటీ

# ప్రమాణ స్వీకారం

- మధిర మార్కెట్‌ను మరింత అభివృద్ధి చేయాలి
- మార్కెట్ కమిటీ ఛైర్మన్ పాలక వర్గంకు రైతులకు సేవ చేసే అవకాశం దొరికింది
- రైతులకు మరింతా సేవలను అందించాలి
- ఎమ్మెల్సీ తాత మధుసూదన్, జిల్లా పరిషత్ ఛైర్మన్ లింగాల కమల్ రాజు, సీడ్స్ కార్పోరేషన్ ఛైర్మన్ కొండబాల కోటేశ్వరరావు

వనం నాగయ్య, కెరటం న్యూస్



మధిర మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా బంధం శ్రీనివాసరావు, వైస్ ఛైర్మన్ గా కటికల సత్యనారాయణ రెడ్డి, డైరెక్టర్లు ఎమ్మెల్సీ తాత మధుసూదన్, జిల్లా పరిషత్ ఛైర్మన్ లింగాల కమల్ రాజు, సీడ్స్ కార్పోరేషన్ ఛైర్మన్ కొండబాల కోటేశ్వరరావు అధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మధిర మార్కెట్ మార్కెట్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మధిర మిగతా 2లో..



### అన్యాయం ఎక్కడుంటే హనుమంతు

# అక్కడే ఉంటడు

- ధరణి అక్రమాలపై సహించేది లేదు
- వేల ఎకరాల పేదల భూములు మాయం

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

అన్యాయం ఎక్కడ జరిగితే హనుమంత రావు అక్కడే ఉంటాడని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, రాజ్యసభ మాజీ సభ్యులు వి హనుమంతరావు అన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి మిగతా 2లో..

## వచ్చే ఎన్నికల్లో 100 సీట్లు గెలిచి బీఆర్ఎస్‌ను

# బొంద పెడతం

(మొదటిపేజీ తరువాయి..)

పెరిగిందని, భారీకేడ్లు తోసుకుంటూ వచ్చి యువకులు రాహుల్ గాంధీ స్పీచ్ విన్నారని తెలిపారు.

**ఎన్ని ఆటంకాలు సృష్టించినా కాంగ్రెస్ సభకు జన ప్రభంజనం తగ్గలేదు..**

సభకు జనాన్ని రాకుండా అధికార పార్టీ నాయకులు అనేక ఇబ్బందులు సృష్టించారని, ఎక్కడికక్కడ చెక్ పోస్టులు ఏర్పాటు చేసి అడ్డుకున్నారని తెలిపారు. అయినా పార్టీ మీద, తన మీద ఉన్న ప్రేమతో లక్షలాది ప్రజలు హాజరయ్యారని చెప్పారు. తన కూతురి వివాహ రిసెప్షన్ కోసం సాగర్ కాల్వ బ్రిడ్జి మీద ఏర్పాటు చేసి వంతెనను తీసేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేస్తే.. హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నామని పేర్కొన్నారు. కష్టాల్లో ఉన్న ఆర్టీసీని ఆదుకుందామని మేము భావించి బస్సులు అడిగితే ముందు ఇస్తామని తరువాత ఇవ్వడం కుదరదని చెప్పడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. అయినా ప్రజలు వివిధ రూపాల్లో సభకు వస్తుంటే అడ్డుకోవడం వారి దిగజారుడుతనానికి నిదర్శమన్నారు. బీఆర్ఎస్ సభలు పెడితే అధికార యంత్రాంగాన్ని మొత్తం ఉపయోగిం చుకుంటుందని, తాము సభలు పెడితే కనీస సౌకర్యాలు కల్పించలేదని ఆరోపించారు. జాతీ య పార్టీ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వస్తుంటే పోలీసులు సభ వద్ద ఉండకుండా చెక్ పోస్టులు ఏర్పాటు చేసి అక్కడ కాపలాగా ఉన్నారని ఫైర్ అయ్యారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ కుమారుడు రాహుల్ గాంధీ సభకు వస్తుంటే ముఖ్యమంత్రి, డీజీపీ, సీపీ ఇచ్చే మర్యాద ఇదేనా అంటూ దుయ్యబట్టారు. సభ సక్సెస్ అయిందని అన్ని పత్రికలు, చానళ్లలో పేర్కొంటే.. అధికార పత్రిక, ఛానల్ మాత్రం కరపత్రంలా మారి కల్పిత కథలతో వారికి అనుకూలంగా డబ్బా కొట్టుకుందన్నారు.

**వారికి కంటివెలుగు అద్దాలు అవసరం..**

అధికార పార్టీలో తనకు సరైన గౌరవం లభించడం లేదని ఓ మంత్రి షిండే అవతారం ఎత్తుదామని ప్రయత్నించడం కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో పింఛన్ పెంచాలని మంత్రులు డిమాండ్ చేస్తున్నారని వారి సలహాలు తీసుకునే స్థాయిలో కాంగ్రెస్ పార్టీ లేదని అభిప్రాయపడ్డారు. అక్కడ ఉన్న పరిస్థితులకు అనుగుణంగా రానున్న కాలంలో తగిన నిర్ణయాలు తీసుకుంటామని వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో అవినీతి జరిగిందని తాము చెప్పడం లేదని, కాగ్ నివేదికలోనే ఈ విషయం వెల్లడించందని తెలిపారు. సభకు జనాలు రాలేదని బీఆర్ఎస్ మంత్రులు ప్రెస్ మీట్లు పెట్టి మరీ చెబుతున్నారని, వారికి కామెర్లు వస్తే తామేమి చేస్తామని సెటైర్ వేశారు. జనాలు కనపడకపోతే 'కంటివెలుగు' అద్దాలు ధరించి చూడాలని హితవు పలికారు. ఈ విలేకరుల సమావేశంలో కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, మువ్వా విజయ బాబు, తుళ్ళూరి బ్రహ్మయ్య, బొర్రా రాజశేఖర్, డాక్టర్ రాజా రమేష్, ఎన్నారై ఝాన్సీ రెడ్డి, జారె ఆదినారాయణ, కొండూరు సుధాకర్, వూకంటి గోపాల్ రావు, విజయ భాయి, సుతగాని జైపాల్, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి ఉన్నారు.

## అన్యాయం ఎక్కడుంటే హనుమంతు

# అక్కడే ఉంటడు



(మొదటిపేజీ తరువాయి..)

భవనంలో సోమవారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ధరణి పేరుతో బిఆర్ఎస్ ప్రభుత్వం వేల ఎకరాల భూములను పెద్దలకు కట్టబెట్టారని ఆరోపించారు. ఆనాడు ఇందిరా గాంధీ ప్రధాని గా ఉన్నప్పుడు దున్నే వాడిదే భూమి అని వందల ఎకరాలు భూమి ని పేదలకు పంచి పెడితే నేడు బీఆర్ఎస్ ఆ భూములు లాక్కుంటుందని అన్నారు. కీసర ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో పేద రైతులకు జరుగుతున్న అన్యాయం పై పోరాటం చేస్తామని హెచ్చరించారు. కోర్టులో పెండింగ్ ఉన్న భూముల పై పాస్ పుస్తకాలు చేసే అధికారం ఎక్కడిది అని అన్నారు. కోర్టు లో విచారణ జరుగుతున్న భూములకు పాస్ పుస్తకాలు పుట్టించి దొరలకు పంచి పెడుతున్న బీఆర్ఎస్ పతనం అవ్వక తప్పదని ఆయన అన్నారు.ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో వందల ఎకరాల భూముల్లో అక్రమ వెంచర్లకు అనుమతులు ఇస్తు పేదల పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిర గాంధీ పంచి పెట్టిన భూములు ను కాపాడాల్సిన బాధ్యత కాంగ్రెస్ పై ఉందని ఆ భూములను తిరిగి పేదలకు పంచి పెట్టాలని అన్నారు. లేదంటే కాంగ్రెస్ పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు హుస్సేన్, జడ్పీటీసీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మధిర మార్కెట్ కమిటీ

# ప్రమాణ స్వీకారం

(మొదటిపేజీ తరువాయి..)

మార్కెట్ ఎంతో అభివృద్ధి చెందింది అని నూతన పాలకవర్గం కూడ మరింత కృషి చేసి రైతులకు ఏటువంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన సేవలు అందించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం గారు,జిల్లా రైతు బంధు కన్వీనర్ నల్లమల వేంకటేశ్వర రావు గారు, సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర రావు, బీఆర్ఎస్ నాయకులు బొమ్మేర రామ్మూర్తి, వివిధ హెూదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.



## రాహుల్‌వి అన్నీ

# అబద్ధాలే..

(మొదటిపేజీ తరువాయి..)

సంతోషంగా ఉన్నారు. ఒక కొమరం బీం లెక్క సీఎం కేసీఆర్ పట్టాలు ఇచ్చారని ఆదివాసీలు సంతోషం వ్యక్తం చేశారని అన్నారు..

**బీఆర్ఎస్ పార్టీ ఏ పార్టీకి బీ పార్టీగా ఉండదు..**

మా విదానం అన్ని పార్టీలకు సమదూరంగా ఉన్నామనీ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనేక సందర్భాల్లో బీజేపీ కీ బీ టీం గా పనిచేసిందని ఎమ్మెల్సీ వారి మధుసూదన్ అన్నారు. మధుయాష్కీ కూడా బీజేపీ గెలుపు కోసం పని చేసారు..? ఢిల్లీ రాష్ట్ర హక్కుల మీద సుప్రీంకోర్టు ఒక తీర్పు ఇస్తే ఒక శాంతిభద్రతలు విషయంలో తప్ప అన్నిటిలో ఆ రాష్ట్ర ప్రభుత్వానికి హక్కు ఉంటుందని తీర్పు ఇస్తే.....అన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయి.... మీరు ఎందుకు స్పందించలేదు..... మీకు బీజపీకి ఉన్న లోపాయకారి ఒప్పందం ఏమిటని ప్రశ్నించారు. జోడో యాత్ర లో గుజరాత్ ఎందుకు పోలేదు. ఆప్ పార్టీ బీజేపీ పై పోరాటం చేస్తాం అంటే ఎందుకు మద్దతు ఇవ్వలేదు. గిరిజనుల మీద ప్రేమ ఒలకపోస్తున్న కాంగ్రెస్ ఇంద్రావల్లి కాల్పుల పై ఏమి సమాధానం చెబుతారని అన్నారు. ముదిగొండ లో 8మంది ఉసురు తీసుకున్నది మీ ప్రభుత్వం కాదా..? అని ప్రశ్నించారు నిన్న ఒకాయన భూకంపం సృష్టిస్తా అని అన్నాడు. గమీరు ఎంత పిలుపు



ఇచ్చిన ఇక్కడ భూకంపలు ప్రళయలు రాలేదని ఎద్దేవా చేశారు. తెలంగాణ దేవత సోనియా గాంధీ అంటున్న రేవంత్ రెడ్డి సోనియా గాంధీ భాలీదేవత అని అనలేదు అన్నారు. బీఆర్ఎస్ అవినీతికి పాల్పడుతుందని అంటున్నారు. రేవంత్ రెడ్డి గతంలో కాంగ్రెస్ అవినీతి పై చేసిన ఆరోపణలు ఏమి చెబుతాడని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు 82వేల కోట్లతో నిర్మిస్తే.. లక్ష కోట్ల రూపాయల అవినీతి ఎక్కడ జరిగింది.. దీని పై చర్యకు సిద్ధమా అంటే రారని అన్నారు.

**కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడడం నేర్చుకో..**

నీ తమ్ముడు నీ బీజేపీ లోకీ చేరిచ్చి ఆయన గెలుపు కోసం ఫోన్ చేసిన నువ్వు మా పార్టీ గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. కేటీఆర్ ను ఒరే అంటావా మేము తలుసుకోంటే నువ్వు హైదరాబాద్‌లో తిరగలేవు కోమటిరెడ్డి వెంకట రెడ్డి నోరు జాగ్రత్తగా పెట్టుకో అని హితవు పలికారు. తెలంగాణ లో అధికారంలోకి వస్తే ఆసరా పెన్షన్ 4వేలు ఇస్తాము అని అంటున్నారు.. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రంలో ఎందుకు ఇవ్వటం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదు. అధికారంలో ఉన్నపుడు చేయని వారు ఇప్పుడు ఏమి చేస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అంటే ఎలా ఉంటుందో నిన్న సభ చూస్తే తెలిసిపోతుందన్నారు. నిన్న జాయిన్ అయిన నాయకుడు మాట్లాడిన తీరు.. కాంగ్రెస్ పార్టీ నాయకులకు అర్థం ఐందన్నారు. కేసీఆర్ కుటుంబ పాలన అంటున్న రాహుల్ గాంధీ మరి వాళ్ళది ఏమిటి. కుటుంబ పాలనకు సింబల్ కాంగ్రెస్ పార్టీ అన్నారు. మీరు ఏమి చేశారో వాటి గురించి మాట్లాడడి.. అంతే కాని కేసీఆర్, ఆయన కుటుంబ విమర్శించే హక్కు లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ జిల్లాలో ప్రజలు బ్రహ్మరథ పడతారుని అన్నారు. ముచ్చటగా మూడోసారి సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత డిసెంబర్లో ఖమ్మంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తామన్నారు.

# మాతృభూమిపై మమకారం

- నాగులవంచ గ్రామానికి వివీసీ ట్రస్ట్ చేయూత
- ప్రశంసలు కురిపిస్తున్న గ్రామస్తులు





చింతకాని, కెరటం న్యూస్

ఆకాశమంత ఎత్తుకు ఎదిగినా తాము పుట్టి పెరిగిన మాతృభూమి ని కొందరు తమ మనసు లోతుల్లో గుర్తుంచుకుంటూనే ఉంటారు. తాము ఎంతవున్నత స్థాయిలో ఉన్నా, వారికి జన్మనిచ్చిన గడ్డ రుణం తీర్చుకోవడానికి ఇష్టపడుతుంటారు. అందు కోసం చిన్నప్పుడు వారు ఆడిపాడిన గ్రామానికి ఎంతఖర్చు చెయ్యడానికి అయనా వెనుకాడరు. సరిగ్గా ఇవన్నీ కలగలిసిన విలువల రూపమే వంకాయలపాటి వంశం. నాగులవంచ గ్రామని కి చెందిన వంకాయల పాటి వీరయ్య చౌదరి (వీవీసీ) కుటుంబ సభ్యులు తమ జన్మభూమి రుణం తీర్చుకుని గ్రామస్తుల ప్రశంసలు అందుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.

వివిసి అధినేత వంకాయలపాటి వీరయ్య చౌదరి, వారి తాత వంకాయలపాటి రామయ్య, వాళ్ళ అన్న వంకాయలపాటి వెంకటరమణ జ్ఞాపకార్థంగా వీవీసీ ట్రస్ట్ అధినేత వంకాయలపాటి రాజేంద్ర ప్రసాద్ నాగులవంచ గ్రామానికి వైకుంఠ రథము, ఫ్రీజర్, వాటర్ ప్లాంట్, సీసీ కెమెరాలు చెత్త సేకరణ ఆటో ఇవ్వడం జరిగింది. ఇలా నాగులంచ గ్రామానికి జన్మభూమి రుణం తీర్చుకోవడానికి ఉన్నత స్థాయి లో ఉన్నా సొంత ఊరిని గుర్తు పెట్టుకొని సేవా కార్యక్రమాలు చేయటం మామూలు విషయం కాదని గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగులవంచలో సర్పంచి ఆలస్యం నాగమణి వాటిని సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు బసవయ్య, అంబటి టెంకటేశ్వర్లు పాల్గొని రాజేంద్ర ప్రసాద్ ను ఘనంగా సన్మానించారు.

# రైతులకు ఉచిత విత్తనాలు అందించాలి



- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు నున్నా నాగేశ్వరరావు జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

తల్లాడ, కెరటం న్యూస్

తెలంగాణ రాష్ట్రం లో నెలకొన్న తీవ్ర వర్ష భావ పరిస్థితులలో రైతులకు అవసరమైన విత్తనాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితం గా అందించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు నున్నా నాగేశ్వరరావు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. సోమవారం తల్లాడ దొడ్డా కృష్ణయ్య భవన్ లో జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశంలో నున్నా నాగేశ్వరరావు,బొంతు రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం లో కరువు చాయలు ఏర్పడ్డాయి అని ఆదివారం ముఖ్యమంత్రి ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు కరువు పరిస్థితి ఏర్పడింది అని స్వయం గా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు అని అన్నారు, తీవ్ర వర్ష భావ పరిస్థులలో రైతులకు జరిగిన నష్టానికి సహాయ చర్యలు భాగంగా ఉచిత విత్తనాలు అందించాలి అని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ లక్ష రూపాయలు వెంటనే చేయాలి అని అన్నారు పోడు భూములు సాగుచేసుకుంటున్న గిరిజన, గిరిజనేతర పేదలందరికీ పాస్ పుస్తకాలు మంజూరు చేయాలి అని డిమాండ్ చేశారు జిల్లా లో రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు పరిష్కారం కోసం రైతులను సమీకరించి ఉద్యమ కార్యాచరణ జిల్లా కమిటీ సమావేశంలో నిర్ణయం చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాతా భాస్కరరావు, బండి రమేష్, వాసిరెడ్డి ప్రసాద్, సహాయ కార్యదర్శులు చింతనిప్పు చలపతిరావు దుగ్గి కృష్ణ ,గొడవర్తి నాగేశ్వరరావు, బిక్కసాని గంగాధర్, శీలం ఫకీరమ్మ, రచ్చా నరిసింహరావు, వనమా చిన్న సత్యనారాయణ,మల్లెంపాటి రామారావు, శీలం సత్యనారాయణ రెడ్డి, రాజా బాబు, సుదర్శన్ రెడ్డి, వెంకటరెడ్డి, రాజు, బాణాల శ్రీనివాసరావు, ముదిగొండ అంజయ్య కొల్లెంటి ఉంపేందర్,సన్మతరావు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత..

ఖమ్మం రూరల్, కెరటం న్యూస్

మండలంలోని పెద్దతండా పంచాయతీ పరిధిలో గల ఇందిరమ్మ కాలనీలో సోమవారం సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి సహకారంతో మంజూరైన చెక్కులను సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు నందిగామ కృష్ణ లబ్ధిదారులకు అందజేశారు.ఇందిరమ్మ కాలనీకి చెందిన భీమపోగు సారయ్యకు మంజూరైన 17,600,కే.సరితకు మంజూరైన 6000 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు ఏటుకూరి ప్రసాదరావు, ఐద్వా మండల అధ్యక్షురాలు ఏటుకూరి పద్మ,గ్రామ శాఖ సభ్యులు నందిపాటి లక్ష్మయ్య, నాగాటి బాబు, యడవల్లి హనుమంతరావు, ఏనుగు గోవిందరావు, క్రాంతి కుమార్, వీరబాబు, పిల్లి శ్రీను, రామచంద్రు, జోగి సుధాకర్, శ్రీను పాల్గొన్నారు.





# విద్యతోనే ఉన్నత లక్ష్యాలు

- పరిశ పుల్లయ్య విద్యారంగ సేవలు అభినందనీయం: ఆర్సివో ప్రత్యూష
- పిఎస్ఆర్ ట్రస్టు ఆర్థిక చేయూత

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరుకోగలమని పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు పరిశ పుల్లయ్య తెలిపారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమించి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆయన కోరారు. సోమవారం ఖమ్మంలోని అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ఐఐటీలో స్థానం సంపాదించిన విద్యార్థులకు పిఎస్ఆర్ ట్రస్టు ద్వారా ఒక్కొక్కరికీ రూ. 20వేల ఆర్థిక సాయం అందించారు. రఘునాథపాలెం గ్రామానికి చెందిన నిరుపేద బాలిక బుట్టి కీర్తిప్రియ గురుకుల కళాశాలలో చదివి ఐఐటీ కాన్పూర్లో సీటు సంపాదించింది. ఈమె నిరుపేద దళిత కుటుంబానికి చెందినది కావడం, ఆర్థిక ఇబ్బందులు ఉండడంతో ట్రస్టు తరుపున రూ. 20వేల చెక్కును పరిశ పుల్లయ్య అందజేశారు. ఇదే కళాశాలలో చదివి తెల్దారుపల్లి గ్రామానికి చెందిన పాము యశస్విని ఐఐటి పాల్కాడ్లో స్థానం సంపాదించింది. ఈమెకు కూడా ట్రస్టు తరుపున రూ. 20వేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధి కోసం ట్రస్టు కృషి చేస్తుందన్నారు. ఉత్తమ విద్యార్థులకు ఆర్థికంగా దన్నుగా నిలవడం విద్యాలయాలలో మౌలిక వసతులు కల్పించడం ధ్యేయంగా పిఎస్ఆర్ ట్రస్టు పని చేస్తుందన్నారు. ఆర్ సి వో కొత్తపల్లి ప్రత్యూష మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధికి ట్రస్టు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఈ ఒక్క కళాశాలలోనే దాదాపు 15మందికి భారీగా ఆర్థిక సాయం అందజేశారని వారి ఆర్థిక సాయంతో అనేక మంది ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని ఆమె తెలిపారు. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వారికి చేయూత నిచ్చేందుకు పిఎస్ఆర్ ట్రస్టు మార్గదర్శిగా వ్యవహరిస్తుందని ఆమె తెలిపారు. విద్యా దానం ఎంత గొప్పదో విద్యను అభ్యసించేందుకు ఊతగా నిలవడం కూడా అంతే గొప్ప విషయమని ప్రత్యూష తెలిపారు. కళాశాల విద్యార్థులకు దన్నుగా నిలవడమే గాక విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తున్న పరిశ పుల్లయ్యను అధికారులు, అధ్యాపక సిబ్బంది గురు పౌర్ణమి సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ చావా జ్యోతి, అధ్యాపకులు దామాల రాంకోటి, పాషా, బోసు, వెంకటేశ్వరరావు, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# సాయి బాబా మందిరంలో మదన్ లాల్ పూజలు

వైరా, కెరటం న్యూస్

వైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ సోమవారం వైరా మున్సిపాలిటీ పరిధి లోని 5 సాయి బాబా మందిరంలో, 10 వార్డు గండగలపాడు గ్రామ సమీపంలో ఉన్న సాయి బాబా మందిరంలో గురు పౌర్ణమి సందర్భంగా వైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ ఆలయ కమిటీ నిర్వాహకులు మరియు అర్చకులు సంప్రదాయ బద్ధంగా మదన్ లాల్కు స్వాగతం పలికారు. అనంతరం భక్తులతో కలిసి మదన్ లాల్ అన్నదానం కార్యక్రమంలో మదన్ లాల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 5 వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, మాదినేని దుర్గా ప్రసాద్, హనుమకొండ రమేష్, శెట్టిపల్లి శ్రీనివాస్ రావు, దోంతేబొయన చింతయ్య, మేడ శ్రీనివాస్ రావు, అయల కనక రత్నం, నర్లబోలు వెంకట రెడ్డి, దోంతేబోయన గోపి, గుజ్జర్లపుడి దేవ రాజు, ఒర్సు నరసింహారావు, యంద్రతి గోపాలరావు, వీరభద్రం, రంగ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.







## గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్ వర్కర్లకు

# కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

- **రాష్ట్రం మొత్తం ఒకటే హెూదాని అమలు చేయాలి**
- **గిరిజనసంక్షేమ శాఖకమిషనర్ కార్యలయం ముందు దర్నా**

వనం నాగయ్య, కెరటం న్యూస్

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్ డైలీ వేజ్ మరియు ఔట్ సోర్సింగ్ వర్కర్లకు కనీస వేతనం 26,000 ఇచ్చి రాష్ట్రవ్యాప్తంగా ఒకటే హెూదాను అమలు చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్స్ డైలీ వేజ్ మరియు ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మధు డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం ముందు జరిగిన ధర్నా సందర్భంగా యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె బ్రహ్మచారి అధ్యక్షతన జరిగిన ధర్నా సభలో బి మధు మాట్లాడారు. గత 35 సంవత్సరాలుగా డైలీ వేజ్ వర్కర్లుగా పిలవబడుతూ గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని హాస్టల్స్ ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న 3070 మంది కార్మికులను ఆర్థిక శాఖ డైలీ వేస్ అనే పదాన్ని ఆమోదించటం లేదు అనే పేరుతో వారిని ఔట్ సోర్సింగ్ కార్మికులుగా మార్చి వేతనాలు తగ్గించాలనే ప్రయత్నాన్ని ప్రభుత్వం చేస్తుందని ఈ ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఉన్న వేతనాన్ని ఏమాత్రం తగ్గించకుండా కనీస వేతనం 26000గా నిర్ణయించి రాష్ట్రవ్యాప్తంగా కార్మికులందరికీ ఒకే హెూదాను( పేరును) నిర్ణయించాలని సిఐటియు డిమాండ్ చేసింది 35 సంవత్సరాల సర్వీస్ ని గుర్తించకుండా ప్రభుత్వం, ఆర్థిక శాఖ అనాలోచితంగా అడ్డగోలు నిర్ణయాలు చేయడాన్ని సిఐటియు తీవ్రంగా ఖండించింది. సహజ న్యాయ సూత్రానికి విరుద్ధంగా ఉన్న వేతనాన్ని తగ్గించడం చట్ట వ్యతిరేకమైన చర్యగా సిఐటియు పేర్కొన్నది. రాష్ట్రవ్యాప్తంగా గిరిజన సంక్షేమ విద్యారంగానికి తమ శ్రమను ధారపోస్తున్న వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించవలసిన అవసరం ప్రాథమిక బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి మధు పేర్కొన్నారు. 1998- 2000 సంవత్సరం మధ్య కాలంలో రాష్ట్రంలో ఆనాటి ప్రభుత్వం నూతనంగా 50కి పైగా ఆశ్రమ పాఠశాలలను నెలకొల్పిందని ఆ సందర్భంగా ఇచ్చిన జీవో నెంబర్ 70లో ప్రభుత్వమే డైలీ వేజ్ ప్రాతిపదికన కార్మికులను తీసుకోవాలని, కాంట్రాక్టు ప్రాతిపదికన టీచర్లను నియమించాలని జీవో ఇచ్చిందని సిఐటియు గుర్తుచేసింది. కానీ ప్రస్తుత ఆర్థిక శాఖ అధికారులు 1994 కు ముందే ఉన్న వర్కర్లను మాత్రమే డైలీ వేజ్ వర్కర్లుగా గుర్తిస్తామని మిగిలిన వారిని గుర్తించమని పేర్కొనడం సరైనది కాదని సిఐటియు పేర్కొన్నది. 94 తర్వాత 1998-2000 సంవత్సరం మధ్యలో ఆర్థిక శాఖ డైలీ వేజ్ వర్కర్ల నియామకాన్ని ఎలా అంగీకరించిందని సిఐటియు ప్రశ్నించింది. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక శాఖ అధికారులు తలా తోక లేని నిర్ణయాలతో కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని సి ఐ టి యు విమర్శించింది. 94 కి ముందు నుండే 400 మందికి పైగా కార్మికులు పనిచేస్తున్నారని వారిలో ఇప్పుడు 150 మంది పేర్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయని అధికారులు చెప్పటం వారి యొక్క బాధ్యత రాహిత్యానికి, రికార్డులు సక్రమంగా నిర్వహించకపోవటానికి నిదర్శనంగా పేర్కొన్నారు. మొత్తం కార్మికుల యొక్క సర్వీస్ ను పరిగణలోకి తీసుకొని తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి ఐదు సంవత్సరాల సర్వీస్ కలిగిన కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ డిమాండ్ చేశారు. పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ వర్కర్లకు జీవో నెంబర్ 60 ప్రకారం 15,600 వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రతి కార్మికుడికి పది లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ,రెండు నుంచి పది నెలల వరకు వివిధ జిల్లాల్లో వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని పెండింగ్ వేతనాలు మొత్తం చెల్లించాలని సిఐటియు డిమాండ్ చేసింది. కరోనా లాక్ డౌన్ కాలానికి పూర్తి వేతనం చెల్లించాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి మధు డిమాండ్ చేశారు. ప్రతి వర్కర్ కి రెండు జతల యూనిఫాం బట్టలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోస్ట్ మె ట్రిక్ వర్కర్ల నుండి ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ కట్ చేసిన పీఎఫ్ డబ్బులు మొత్తం కార్మికుల అకౌంట్లో జమ చేసే విధంగా ఏజన్సీనిర్వహకులను ఆదేశించాలని, పీఎఫ్ డబ్బులు కార్మికుల ఎకౌంట్లో డబ్బులుజమ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఏజెన్సీ నిర్వాహకులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సిఐటియు డిమాండ్ చేసింది. అనంతరం సమస్యలతో కూడిన వినత పత్రాన్ని గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి కి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డైలీ వేజ్ వర్కర్లందరినీ ఒకే హెూదా కిందికి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నామని దీనివల్ల ఉమ్మడి ఖమ్మం జిల్లా వర్కర్లకు వేతనాలు తగ్గుతాయని అయితే సిఐటి యు యూనియన్ కోరిన విధంగా వారి వేతనాలు తగ్గించకుండా వారికి న్యాయం చేయాలని ప్రభుత్వానికి, ఆర్థిక శాఖకు లేక పెడతామని పేర్కొన్నారు పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ వర్కర్లకు బకాయి వేతనాలు చెల్లించడంతోపాటు వారి వేతనాలు పెంచే విధంగా త్వరలోనే ఆదేశాలు వస్తాయని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరికి రెండు జతల యూనిఫాం బట్టలు ఇచ్చే విధంగా కమిషనర్ గారి ముందు, గౌరవ మంత్రి గారి ముందు ప్రతిపాదనలు పెడతామని వారి ఆమోదంతో యూనిఫామ్ బట్టలు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పిఎఫ్ డబ్బులు వర్కర్ల ఎకౌంట్లో పూర్తిస్థాయిలో జమ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు .1994 కి ముందు నుండి పనిచేస్తున్న వారి వివరాలను అన్ని ఐటీడీఏల నుండి మరొకసారి సమగ్రంగా తెప్పించి వారి పేర్లను పరిశీలన చేస్తామని హామీ ఇచ్చారు జిల్లాల వారీగా బకాయి వేతనాలు చెల్లించేందుకు అవసరమైన బడ్జెట్ విడుదల చేశామని జిల్లా అధికారులు ఎందుకు చెల్లించలేదు సమీక్షించేందుకు జూన్ 4వ తేదీన అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేస్తామని అనంతరం బకాయి వేతనాలు మొత్తం చెల్లించే విధంగా తక్షణ చర్యలు తీసుకుంటామని సర్వేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు రత్నం రాజేందర్ వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్ నాయకులు హీరాలాల్ శ్రీను అనంతరాములు పద్మ రాములు జయ లక్ష్మణ్ నాయక్ రామ డి శ్రీనివాస్ పున్నమ్మ ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బలం మారోమారు నిరూపితమైంది

- **తెలంగాణ జన గర్జన సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు**
- **జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్**

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్



తెలంగాణ జన గర్జన సభతో ఖమ్మంలో కాంగ్రెస్ బలం ఏంటో మరో మారు నిరూపితం అయిందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ స్పష్టం చేశారు.జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. సిఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపులో భాగంగా జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ జన గర్జన సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఖమ్మంలో ప్రారంభమైనప్పటి నుంచి సభ ముగించేంతవరకు కష్టపడిన ప్రతి ఒక్కరికీ ప్రింట్ మరియు పత్రికా విలేకరుల మిత్రులకు అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వ అధికారులు అధికార పార్టీకి కార్యకర్తల్లా వ్యవహరించి ప్రజాభిమానాన్ని అణచివేయాలని చూసిన ప్రజలు ఏమాత్రం లెక్క చేయకుండా సభకు హాజరయ్యారని వారి గుండె ధైర్యానికి కృతజ్ఞతలు తెలిపారు. అంచనాలకు మించి ప్రజలు హాజరయ్యారని ఆనందం వ్యక్తం చేశారు.ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజా అభిమానాన్ని ఆపలేరని అన్నారు. తెలంగాణ జన గర్జన సభతో ప్రత్యర్థుల గుండెల్లో రైళ్ళు పరుగెత్తాయని అన్నారు. ఇదే ఉత్సాహంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ సిద్ధాంతాలని అభిమానించి పార్టీ లో చేరిన ప్రతి ఒక్కరికీ జిల్లా కాంగ్రెస్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.వారితో పాటు మైనార్టీ సెల్ జిల్లా నాయకులు సయ్యాద్ ముజా హిధ్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు బెల్లం శ్రీను పాల్గొన్నారు.

# జన నీరాజనం..

- నిర్బంధాల నడుమా ఉప్పొంగిన ప్రజాభిమానం
- ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు
- నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు ప్రయోగించిన ప్రజాభిమానం ఒక ఉప్పెనల ఉప్పొంగిందని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ ఆనందం వ్యక్తం చేశారు. సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పాదయాత్ర మొదలు ముగింపులో భాగంగా నిర్వహించిన తెలంగాణ జన గర్జన సభను విజయవంతం చేసిన అశేష జనవాహినితో మీడియా మిత్రుల కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు సోమ వారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రభు త్వం, పోలీసులు అధికారులు ప్రజలను రాకుం డా చేయాలని ఎన్ని ఇబ్బందులు పెట్టినా తెలం గాణ జన గర్జన సభ అత్యంత విజయవంతం అయిందని పేర్కొన్నారు. ఈ సభ విజయవంతం కావడంలో సజకరించిన మీడియా, పాత్రికేయ మిత్రులు ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ తరఫు న ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. జన గర్జన సభకు బస్సులు, కార్లు, ఇతర వాహ నాలు రాకుండా ప్రభుత్వం, పోలీసులు చేసిన కుటిల యత్నాలు తిప్పికొట్టి సభ విజయవంతం కావడానికి కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకూ కృతజ్ఞతలు తెలిపారు. అధికారం ఎవరికి ఎప్పటికి శాశ్వతం కాదు అనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని మాకు అధికారం కొత్త కాదు మేము అధికారాన్ని ప్రజల కోసం, ప్రజా శ్రేయస్సు కోసం మాత్రమే ఉపయోగించామని తెలిపారు. బీఆర్ఎస్ లానే కాంగ్రెస్ కూడా నిర్బంధాలు చేసి ఉంటే అధికార హహంతో ఉన్నా నేతలు చిప్ప కూడు గతి పట్టేదని అన్నారు. కాంగ్రెస్ సిద్ధాంతాలు నచ్చి కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు జరిగాయని అన్నారు. మేము ప్రజాస్వామ్యానికి, రాజ్యంగాన్ని అనుసరించి పాలన సాగించాము. మీలాగా బస్సులు ఆపడం, సభకు వచ్చేవారికి నీళ్లు కూడా అండకూడదు అని వాటర్ ప్లాంట్ ను బలవంతంగా మోసి వేసేలా ఒత్తిడి చేయడం మీ కురచ మనస్తవత్వానికి ప్రతీక అని తెలిపారు.



# మతం పేరుతో బీజేపీ చిచ్చు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

భారత దేశంలో మరోసారి బీజేపీ ప్రభుత్వం వస్తే మతల మధ్య చిచ్చు పెట్టి మతోన్మాదం పెరిగి దేశ అంతా అల్లకల్లోలం కావడం ఖాయమని ప్రముఖ రాజకీయ విశ్లేషకులు పిట్టల రవి ఆందోళన వ్యక్తం చేశారు. సీపీఎం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ మరియు ఖమ్మం అర్బన్ కమిటీ ఆధ్వర్యంలో రెండవ రోజు రాజకీయ శిక్షణా తరగతులు సోమవారం ఖమ్మం సుందరయ్య భవనంలో జరిగాయి. టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్ అధ్యక్షతన జరిగిన క్లాస్ లో పిట్టల రవి మాట్లాడారు. %నూూ% సిద్ధాంతము ప్రకారము మతాలు మధ్య రాజకీయ చిచ్చు పెట్టి దేశంలో అశాంతి వుండే విధంగా %నూూ% ప్రయత్నం చేస్తుంది అని ఆరోపించారు. బీజేపీ , %నూూ% ఈ రెండు కవలు పిల్లలు అని, %నూూ% ఆదేశాలు మేరకు మైనార్టీలపై దాడులు చేస్తున్నారు అని ఆరోపించారు. బిజెపి దేశంలో రెండవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాదం విపరీతంగా పెరిగింది అని ఆందోళన వ్యక్తం చేశారు. మనిషి ఏమి తినాలో, ఏ బట్టలు వేసుకోవాలో బిజెపి నేతలు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది అన్నారు. హిందువులు పేరుతో మత రాజకీయాలు చేస్తూ హిందువులపై అదనపు ఆర్థిక భారాలు మోపడం ఏమిటి అని ప్రశ్నించారు. ప్రతి ఎన్నికల సమయంలో భావోద్వేగాలను రెచ్చగొట్టే పనిలో బిజెపి నేతలు వున్నారు అని విమర్శించారు. ఒక పక్క నూతన ఆర్థిక విధానాలతో దేశంలో సంక్షోభం ఏర్పడింది అని, మరోవైపు ప్రజలు ఉద్యమాల్లోకి రాకుండా మతాన్ని ముందుకు తెచ్చి దేశ ప్రజలతో బిజెపి నేతలు ఆటలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. రాబోయే కాలంలో బీజేపీ కి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను మరింతగా తీసుకుని వెళ్ళాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, నాయకులు ఎస్ కే మీరా సాహిబ్, ఉపేంద్ర పాల్గొన్నారు.

# పాదయాత్ర బంధం..

- క్షేత్రస్థాయి సిబ్బందితో భట్టి ఆత్మీయ సమావేశం
- సత్కరించి, సహపంక్తి భోజనం చేసిన భట్టి
- పాదయాత్రను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు: భట్టి



వనం నాగయ్య, కెరటం న్యూస్

పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో క్రియాశీలకంగా క్షేత్రస్థాయిలో పాల్గొన్న సిబ్బందితో సోమవారం సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆత్మీయ సమావేశం నిర్వహించి వారితో సహపంక్తి భోజనం చేశారు. సామాన్యుడిగా పాదయాత్ర నిర్వహించిన భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ లో టెంటు వేసిన శ్రామికులు, చక్కటి భోజనం అందించిన వంట మనుషులు, వాహనాల డ్రైవర్లు, బౌన్సర్లు, వ్యక్తిగత సిబ్బంది, కళాకారులు, డీజే సిస్టం ఆపరేటర్స్, పాటు నడిచిన పాదయాత్రికులు, పాదయాత్ర క్యాంపు నిర్వహకులు ఇలా అనేక కీలక బాధ్యతలు నిర్వహించిన ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా పలకరించి వారికి భట్టి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారి యోగక్షేమాలను అడిగి కష్టసుఖాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు 109 రోజుల పాటు జరిగిన పాదయాత్రలో ఎదురైన అనుభవాలు వారు పొందిన స్ఫూర్తి, జ్ఞాపకాలను ఈ సందర్భంగా పంచుకున్నారు. ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ ఆరోగ్యం క్షీణించిన లెక్కచేయకుండా చేసిన పాదయాత్రలో ఆయా గ్రామాల్లో ప్రజలను కదిలించిన సన్నివేశాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయి సిబ్బందిని భట్టి విక్రమార్క దుశ్శాలువా కప్పి సత్కరించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాలి బాలాజీ ఆత్మీయ సమావేశంలో భట్టి దంపతులను పోచంపల్లి పట్టు శాలువాను కప్పి సత్కారం చేసి శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరావు, ఖమ్మం డిసిసి అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పాదయాత్ర కన్వీనర్ బుల్లెట్ బాబు, ఓయూ జెఏసి రాష్ట్ర అధ్యక్షులు లోకేష్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ రవిబాబు, ఖమ్మం ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, పాదయాత్రికులు కల్తీ వెంకట్, డి రాజీవ్ గాంధీ, వేణు, అంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు: భట్టి**

పీపుల్స్ మార్చ్ పాదయాత్ర తో పాటు ఖమ్మంలో నిర్వహించిన జనగర్జన బహిరంగ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క కృతజ్ఞతలు తెలిపారు. మార్చి 16న ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం, పిప్పిరి గ్రామం నుంచి ప్రారంభమై జులై 02న ఖమ్మం వరకు సాగిన 109 రోజుల పాదయాత్రలో పాల్గొన్న ప్రజలకు సహకరించిన ఏఐసీసీ, పీసీసీ, డిసిసి, బ్లాక్, మండల, గ్రామ శాఖ నాయకులకు, పార్టీ అనుబంధ సంఘాల శ్రేణులకు, సంఘీభావం తెలిపిన సామాజికవేత్తలు, ఇతర రాజకీయ పార్టీల నాయకులు, యువజన సంఘాల సభ్యులకు, విస్తృతంగా మీడియా కవరేజ్ చేసిన జర్నలిస్టు మిత్రులందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు చెప్పారు. ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించిన వాటన్నిటిని అధిగమించి ఎదురొడ్డి పాదయాత్ర ముగింపు సందర్భంగా ఖమ్మంలో ఆదివారం నిర్వహించిన తెలంగాణ జన గర్జన సభకు విచ్చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# పోడుసాగు చేసుకుంటున్న గిరిజనేతరులకు హక్కుపత్రాలివ్వాలి

- పోడు సమస్యపై బిఆర్ఎస్‌వి కంటితూడుపు చర్యలు
- పోడుపై కెసిఆర్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి..
- సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో గణేశ్వరం గ్రామంలో ప్రదర్శన- బొడ్రాయి సెంటర్‌లో ధర్నా చేసిన పోడు సాగుదారులు
- పోడు భూముల పత్రాలు అందరికీ ఇవ్వకపోతే మరో పోరాటం చేస్తాం.
- సీపీఎం రఘునాథ పాలెం మండల కార్యదర్శి ఎస్. నవీన్ రెడ్డి



రఘునాథపాలెం, కెరటం న్యూస్

మండలంలో అనేక దశాబ్దాలుగా పోడు భూమి నే నమ్ముకుని సాగు చేసుకుంటున్న గిరిజనేతరులకు హక్కు పత్రాలు ఇవ్వాలని, పోడు పత్రాలు అందరికీ ఇవ్వకపోతే మరో పోరాటం నిర్వహిస్తామని సీపీఐ(ఎం) రఘునాథ పాలెం మండల కార్యదర్శి ఎస్. నవీన్ రెడ్డి తెలియజేశారు. సోమవారం మండల పరిధి లోని గణేశ్వరం గ్రామంలో సిపిఎం రఘునాథ పాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో పోడు సా గు దారులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వ హించి అనంతరం గ్రామ బొడ్రాయి సెంటర్ వద్ద ధర్నా చేశారు. అనంతరం జరిగిన సభ కార్యక్రమంలో ఎస్. నవీన్ రెడ్డి మాట్లాడుతూ సీపీఎం పార్టీ చొరవ మరియు పార్టీ ఆధ్వర్యం లో జరిగిన అనేక పోరాటాల ఫలితంగా దర ఖాస్తులు తీసుకున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోడు భూములను 2018 వరకు సాగులో ఉన్న వారికి దరఖాస్తు చేసుకున్న వారందరికీ హక్కు కల్పిస్తామని కెసిఆర్ పేర్కొన్నారని గుర్తు చేశా రు. అనేక దశాబ్దాలుగా పోడు భూమునే న మ్ముకుని జీవనం కొనసాగిస్తున్న బీసీలకు హక్కు పత్రాలు ఇస్తామంటూ,,, గ్రామాల్లో అధికారులు సర్వేలు నిర్వహించరాన్నరు. పోడు పట్టాలు వస్తాయని గిరిజనేతరులు ఆశలతో ఎదురు చూశారని వారన్నారు. కానీ చివరికి వారికి నిరాశ మిగిలిం దన్నారు. మండల పరిధిలో సు మారు 1200 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలియజేశారు. కేవలం 197 ముందుకు మా త్రమే హక్కు పత్రాలు ఇచ్చారని అన్నారు. ఇది సరైన కాదన్నా రు. మండలం లో 50 శాతం కూడా పోడు పత్రాలు అందించడం లేదని విమర్శించారు. తక్షణమే సర్వే పూర్తయిన రైతులందరికీ హక్కు పత్రాలు మంజూరు చేసి కేసీఆర్ ప్రభుత్వం మాట నిలుపుకోవాలన్నారు. మండలంలో తిర స్కరణకు గురైన దరఖాస్తులను రీ సర్వే నిర్వ హించి రైతులకు న్యాయం జరిగేటట్టు చూడా లని వారన్నారు. అదేవిధంగా మరణించిన వారి పైన ఉన్న హక్కు పాత్రలను వాళ్ళ కుటుంబ సభ్యుల పేర్లతో పాత్రలను బదలాయింపు చేయ డం కోసం మరో సారి దరఖాస్తులకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కన్నెగంటి తిరుపయ్య, కన్నెగంటి వెంకన్న, వల్లూరి శ్రీనివాస్, వల్లూరి వెంకటనారాయణ, రాములమ్మ, నరసమ్మ, దుంప వెంకన్న, జోగు రామకృష్ణ, సిద్ధంశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.